**Government Degree College, Uravakonda**

**Anantapuramu**

www.gdcuravakonda.ac.in

Email: gdc.uravakonda@gmail.com

---

# Campus Chronicles

**MONTHLY COLLEGE MAGAZINE**

**July-2026** **Vol. II, Issue - 55**

## Editorial Board

:

**Editorial Board**

Chief Editor : Dr G. Sailaja Rani, Principal
Associate Editor : Sri T.N. Masthanappa, Vice-Principal
Editorial Board Members: Dr. P. Murali, IQAC Coordinator
Dr. B. Venkata Ramudu, Lecturer in Statistics
Sri. S. Narayana Swamy. Lecturer in English
Sri. K.P. Nagendra Gowd, JKC FTM.
M. Jayakrishna, II B. Com Gen Honours.
M S Shahida Begum, II BSc Chemistry Honours

| S.No | Date | Name of the Activity | Page No. |
|---|---|---|---|
| 1 | 01-07-2026 | Admission Campaign at AP Modal School Thatrakal | 01-03 |
| 2 | 07-07-2026 | Admission Process on 07-07-2026 | 04 |
| 3 | 08-07-2026 | Admission Campaign on 08-07-2026 | 05 |
| 4 | 08-07-2026 | Campus Cleaning by NSS Departments on 08-07-2026 SASA | 06-07 |
| 5 | 10-07-2026 | Short Tearm Internship Evalation Programme | 08-10 |
| 6 | 13-07-2026 | CSP Evalation Programme | 11-12 |
| 7 | 18-07-2026 | Campus Cleaning by NSS Unit I & II | 13 |
| 8 | 19-07-2026 | Chess Competitions Conducted by LIONS Club | 14-16 |
| 9 | 21-07-2026 | Department of NSS Units I & II on Seed Balls Programme | 17-18 |
| 10 | 26-07-2026 | NCC Students Attended Training Programme at HYD | 19 |
| 11 | 28-07-2026 | Plantation Programme Conducted by NSS unit I & II And Donated 20 Chairs from N Vasundra Devi Rtd Lecturer, Dr. N. Narayana Swamy participated. | 20-21 |
| 12 | 30-07-2026 | Admission Campaign on 30-07-2026 | 22 |
| 13 | 31-07-2026 | NSS Voluntary Students Participated Nasha Mukt Bharat Abhiyaan, or the Drug-Free India Campaign, District level participated | 23-28 |


**Principal Message:**



**Dr. G. Sailaja Rani, Principal**

**This monthly college magazine "Campus Chronicles" of Govt. Degree College, Uravakonda covers all the curricular and co-curricular activities under taken by the college during the month of July,2026. This Magazine reveals all the educational activities which are aimed to reach our college aim and objectives. These activities are very much helpful to attain our college Motto of "Sradhavan Labha the Gnanam". Hence I appreciate efforts of faculty and students in conducting these activities. These activities are very much helpful to our students for their overall develop.**

1. Admission Campaign at AP Modal School Thatrakal 01-07-2026






2. Admission Campaign on 07-07-2026






3. Admission Campaign on 08-07-2026







4. Campus Cleaning by NSS Departments on 08-07-2026 SASA









GPS Map Camera
Uravakonda, Andhra Pradesh, India
W7m2+x4p, Uravakonda, Andhra Pradesh 515812, India
Lat 14.933955° Long 77.250215°
Wednesday, 08/07/2026 12:50 PM GMT +05:30
Google


5. **Short Tearm Internship Evalation Programme**







Govt. Degree College, Uravakonda
Department of BA. Economic (Hon)
Short Term Internship
Viva-voce
Date: 10/07/2026
GPS Map Camera
Uravakonda, Andhra Pradesh, India
W7p2+55c, Uravakonda, Andhra Pradesh 515812, India
Lat 14.93525° Long 77.250091°
Friday, 10/07/2026 01:07 PM GMT +05:30
Google


Govt. Degree College, Uravakonda
Department of BA. Economic (Hon)
Short Term Internship
Viva-voce
Date: 10/07/2026
GPS Map Camera
Uravakonda, Andhra Pradesh, India
W7p2+55c, Uravakonda, Andhra Pradesh 515812, India
Lat 14.93525° Long 77.25009°
Friday, 10/07/2026 01:08 PM GMT +05:30
Google


N.VENKATESULU
Lecturer in Commerce




30/06/26
GOVERNMENT DEGREE COLLEGE URAVAKONDA
B.A HISTORY HONOUR'S
SEMESTER-II -2025-2026
SERVICE PROJECT
VIVA-VOCE - 13.07.2026
GPS Map Camera
Uravakonda, Andhra Pradesh, India
W7p2+55c, Uravakonda, Andhra Pradesh 515812, India
Lat 14.93532° Long 77.250103°
Monday, 13/07/2026 01:02 PM GMT +05:30
Azimuth/Bearing : 56.83°
57° NE
Facing North East
465 m
32.43 µT
Google


Computer Science

.

6. **CSP Evalation Programme**






GPS Map Camera
Google
Uravakonda, Andhra Pradesh, India
W7m2+x4p, Uravakonda, Andhra Pradesh 515812, India
Lat 14.934607° Long 77.25069°
Monday, 13/07/2026 03:04 PM GMT +05:30


GPS Map Camera
Google
Uravakonda, Andhra Pradesh, India
W7m2+x4p, Uravakonda, Andhra Pradesh 515812, India
Lat 14.934607° Long 77.25069°
Monday, 13/07/2026 03:12 PM GMT +05:30

7. **Campus Cleaning on 18-07-2026**





8. **Chess Competitions Conducted by LIONS Club**






# ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రపంచ చదరంగం దినోత్సవం

## - లయన్స్‌క్లబ్‌తో కలిసి చదరంగం పోటీలు, బహుమతుల ప్రదానం

ఉరవకొండ, జూలై 20 ప్రభాతవార్త



చదరంగం పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రపంచ చదరంగం దినోత్సవం ఘనంగా జరిగింది. లయన్స్ క్లబ్‌తో కలిసి కళాశాల శారీరక విద్యా విభాగం, కామర్స్ విభాగాలు విద్యార్థులకు చదరంగం పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డా॥టి.శైలజరాణి, వైస్ ప్రిన్సిపాల్ డా॥టి.ఎన్.మస్తానప్ప, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కరణం వేదమూర్తి, జోనల్ ఛైర్మెన్ సి.నాగేశ్వరరావు, మాజీ రీజినల్ ఛైర్మెన్ టి.గణేష్‌బాబు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆలోచనా శక్తిని పెంపొందించుకోవడానికి చదరం గం ఆట ఎంతో దోహదపడుతుందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఆసక్తి ఉన్న క్రీడలను ఎంపిక చేసుకొని అందులో రాణిస్తే మంచి భవిష్యత్తు సొంతమవుతుందన్నారు. ఈ సందర్భంగా చదరంగం పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రోత్సాహ క బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు బి.లక్ష్మినారాయణ, తిప్పయ్య, కామ ర్స్ అధ్యాపకులు నీలి వెంకటేశులు, రామాంజినేయులు, సీతారామ గుప్త, ఫిజికల్ డైరెక్టర్ ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్న దృశ్యం

9. **Department of NSS Units I & II on Seed Balls Programme**







NOT ME - BUT YOU
NATIONAL SERVICE SCHEME
21/07/2026 11:39 AM GMT+5
Uravakonda Andhra Pradesh
Lat: 14.934685
Long: 77.25062


UNIT- I & II
Masineni's Uravakonda Andhra Pradesh Jul 21, 2026, 12:02

10. **NCC Students Attended Training Programme at HYD on 26-07-2026**

ఈనాడు జిల్లా వార్తలు

**ఉరవకొండ, కణేకల్లు, న్యూస్‌టుడే:** ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం చదువుతున్న అహమ్మద్, షఫీ, అశోక్ చదువుతో పాటు ఎన్‌సీసీ శిక్షణ పొందుతున్నారు. తాజాగా ఈనెల 16 నుంచి 25 వరకు సికింద్రాబాద్‌లో ఎన్‌సీసీ ఆర్మీ అటాచ్‌మెంట్ శిబిరానికి ఎంపికై, శిక్షణ పూర్తి చేసుకున్నారు. అక్కడ వెపన్‌ను వినియోగించడం, దాని ప్రయోజనాలతో పాటు క్రమశిక్షణ, డ్రిల్, ఆర్మీలో ఇచ్చే అన్ని రకాల శిక్షణ పొందారు. ఏ అంశాన్ని ఎలా మలుచుకోవాలి, సమాజంలో అందరితో ఎలా మెలగాలి, సామాజిక సేవల్లో యువత పాత్ర ఏమిటి అనే విషయాలపై అవగాహన పొందారు. ఈ సందర్భంగా యువకుల మనోభావాలు వారి మాటల్లోనే..

## ఎన్‌సీసీ శిక్షణ..
# భవితకు నిచ్చెన

### సైనికుడిగా రాణించాలని..



మాది ఉరవకొండ మండలం ఆమిద్యాల. వ్యవసాయ కూలీ కుటుంబం. డిగ్రీతోపాటు ఎన్‌సీసీ శిక్షణలో రాణించే దిశగా సాధన చేస్తున్నా. ఆర్మీలో సైనికుడిగా రాణించాలన్నదే లక్ష్యం. అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే శిక్షణ పొందుతున్నా. దేశానికి నా వంతు సేవ చేస్తాను. **- అహమ్మద్**

### పోలీసు ఉద్యోగం సాధిస్తా..



మాది కణేకల్లు మండలం హనుమాపురం. మధ్యతరగతి కుటుంబం. బీకాం చదువుతున్నా. ఎన్‌సీసీ ఆర్మీ అటాచ్‌మెంట్ శిక్షణ ఉపకరించింది. అక్కడ అనేక విషయాలు తెలిశాయి. చదువులో ప్రతిభను చాటి భవిష్యత్తులో పోలీసు శాఖలో ఉన్నత ఉద్యోగాన్ని సాధించాలన్నది లక్ష్యం. **- షఫీ**

### క్రమశిక్షణ, పట్టుదల అలవడ్డాయి..



మాది కణేకల్లు మండలం కళేకుర్తి. గత రెండేళ్లుగా ఎన్‌సీసీలో శిక్షణ పొందుతున్నా. వివిధ శిబిరాల్లో పాల్గొన్నా. ఇప్పటికే కళాశాలలో ఎన్‌సీసీ సార్జెంటుగా రాణిస్తున్నా. ఇక్కడి శిక్షణతో ఉజ్వల ప్రయోజనాలు పొందుతున్నా. క్రమశిక్షణ, పట్టుదల అలవడ్డాయి. ఏ అంశంలోనైనా రాణించగలను అన్న భావన ఏర్పడింది. సాధించగలం అన్న నమ్మకం బలపడింది. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్నది లక్ష్యం. **- అశోక్**

...పె విస్తృత అవగాహన | ఫుట్‌బాల్ ఫైనల్‌కు శ్రీసత్యసాయి జట్టు

11. **Plantation Programme Conducted by NSS unit I & II And Donated 20 Chairs from N Vasundra Devi Rtd Lecturer, Dr. N. Narayana Swamy participated.**






# ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం

## - రూ10వేలు విలువచేసే కూర్చీలు అందించిన డాక్టర్ ఎస్.నారాయణస్వామి




మొక్కలు నాటుతున్న ప్రిన్సిపాల్ డా॥టి.శైలజారాణి

**ఉరవకొండ, జూలై 28 ప్రభాతవార్త**



కుర్చీలను అందిస్తున్న దాతలు

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రిన్సిపాల్ డా॥టి. శైలజా రాణి అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యం లో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి వజ్రకరూరు మండలం కడమలకుంట గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్.నారాయణస్వామి ముఖ్య అతిథిగా హాజరై కళాశాలకు 10వేల రూపాయలు విలువచేసే 20 కుర్చీలను తన అత్త ఎన్.వసుంధరాదేవి జ్ఞాపకార్థం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.నారాయణస్వామి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశేష సేవలు అందిస్తోందన్నారు. ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని పర్యావరణాన్ని కాపాడేందుకు మొక్కల పెంపకం, నీటి సంరక్షణ కార్యక్రమాల్లో యువత ముందుండాలన్నారు. ప్రిన్సిపాల్ డా॥టి.శైలజారాణి, వైస్ ప్రిన్సిపాల్ డా॥టి.ఎన్.మస్తానప్ప మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు ఎం.సుధాకర్, ఎం.విష్ణుప్రియ, కళాశాల అధ్యాపకులు డా॥బి.వెంకటరాముడు, ఎన్.వెంకటేశులు, కె.సుజాత, బి.రామాంజినేయులు, కె.అనీల్, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.





ఆంధ్రప్రభ
Scan to Read Full Pap


# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం

**ఉరవకొండ రూరల్, జులై 28 (ఆంధ్రప్రభ) :** ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఉరవకొండలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వజ్రకరూరు మండలంలోని కదమలకుంట గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎన్. నారాయణస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన అత్త శ్రీమతి ఎన్. వసుంధరాదేవి స్మారకార్థం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రూ.10,000 విలువైన 20 కుర్చీలను విరాళంగా అందజేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్య అందించడంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశేష సేవలు అందిస్తోందని కొనియాడారు. కళాశాలలో నిర్వహిస్తున్న విద్యా, సామాజిక సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ, విద్యార్థులు ప్రదర్శించిన క్రమశిక్షణ, ప్రతిభ, ఉత్సాహాన్ని అభినందించారు.



కళాశాలలో మొక్కలు నాటుతున్న అధ్యాపకులు

ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణాన్ని కాపాడేందుకు మొక్కల పెంపకం, నీటి సంరక్షణ వంటి కార్యక్రమాలలో యువత ముందుండాలని సూచించా రు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. శైల జా రాణి మాట్లాడుతూ, గ్రామీణ కళాశాల అభివృద్ధికి డా. నారాయణస్వామి అందించిన సహకారానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన చేసిన విరాళం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. సీనియర్ అధ్యాపకులు డా. టి. ఎన్. మస్తానప్ప మాట్లాడుతూ వసుంధరాదేవి స్మారకార్థం కళాశాలకు విరాళం అందించడం ద్వారా డా. నారాయణస్వామి చూపిన కృతజ్ఞతా భావం ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కార్యక్రమాధికారులు సుధాకర్ విష్ణుప్రియ ఆధ్వర్యంలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళాశాల ఆవరణలో మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ వెంకటరాముడు, వెంకటేశులు, సుజాత, రామాంజినేయులు, అనిల్, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

12. Admission Campaign on 30-07-2026






13. NSS Voluntary Students Participated **Nasha Mukt Bharat Abhiyaan**, or the **Drug-Free India Campaign**, District level participated








GOVT. DEGREE COLLEGE, URAVAKONDA.

ఆంధ్రప్రభ

Scan to Read Full Paper

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



కార్యక్రమంలో పాల్గొన్న యువతి యువకులు

**అనంతపురం సిటీ, జులై 31 (ఆంధ్రప్రభ)** : భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మేరా యువ భారత్, అనంతపురం నిర్వహణలో నగరంలోని ఎస్ఎస్‌బీఎన్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో నషాముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ జిల్లా స్థాయి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేఎన్‌టీయూ అనంతపురం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జి. మమతా, జిల్లా యువజన అధికారి ఐశయ్య, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కమిటీ సభ్యులు డి.భరత్, ఎస్ఎస్‌బీఎన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.సరిత, నిగమా ఫౌండేషన్ కో-ఫౌండర్ వసుంధర, మై భారత్ కోఆర్డినేటర్ బిసాతి భరత్, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు బిసాటి జీవన్ కుమార్ మరియు కె.జయ మారుతి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె. భార్గవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, యువత దేశ భవిష్యత్తుకు వెన్నెముక అని, మాదక ద్రావ్యాల వినియోగం యువత ఆరోగ్యం, కుటుంబం, సమాజం మరియు దేశ అభివృద్ధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. నషా ముక్త్ భారత్ - వికసిత్ భారత్ లక్ష్య సాధనలో భాగంగా ప్రజల్లో మాదక ద్రావ్యాల నిర్మూలనపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం అతిథులు, యువతతో కలిసి నషాముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ ప్రతిజ్ఞ చేయించారు. భాగంగా జిల్లాలోని యువత కోసం డిక్లమేషన్, కథా రచన, స్లోగన్ రచన, చిత్రలేఖనం, జానపద నృత్యాలు, జానపద గేయాలు, నూక్కడ్ నాటకాలు, షార్ట్ స్టోరీ పోటీలు నిర్వహించారు. వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన యువతకు బహుమతులు ప్రదానం చేయగా, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రశంసాపత్రాలు అందజేశారు. జ్యూరీ సభ్యులు విష్ణుప్రియ, వీరేంద్ర, నాగభూషణ్, నాగశుభ, ప్రగతి పదం యూత్ అసోసియేషన్ సభ్యులు సాయి కార్తిక్, అంబరీష్, రాము, అలాగే మై భారత్ వాలంటీర్లు, యువజన సంఘాల ప్రతినిధులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు యువతీ యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సాక్షి

సూపర్ వైజర్ నాగరత్న, డిప్యూటీ ఎంపిడిఓ సతీష్‌చంద్రఆజాద్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంకటేష్ , వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# 'నషా ముక్త్' పోటీల్లో ప్రథమ బహుమతి



బహుమతి అందుకుంటున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

**ఉరవకొండ:** కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని యువ భారత్ నిర్వహించిన నషా ముక్త్ భారత్ అభియాన్ జిల్లా స్థాయి రీల్, షార్ట్ వీడియో పోటీల్లో ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రథమ బహుమతులు సాధించారు. అనంతపురంలోని ఎస్ఎస్‌బీఎన్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన పోటీల్లో డిగ్రీ బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్) విద్యార్థులు మధు, నవీన్, సుంకన్న, పరశురామ్, పెద్దన్న మాదకద్రవ్యాల వ్యసనం కుటుంబంపై చూపే దుష్ప్రభావాలను రీల్ రూపంలో అద్భుతంగా ప్రదర్శించి ప్రశంసలు అందుకున్నారు. రీల్‌ను జిల్లా ప్రథమ బహుమతికి ఎంపిక చేయడంతో వారు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రీల్‌కు కథ, స్క్రీన్, దర్శకత్వం బాధ్యతలు సుధాకర్ చేపట్టారు. విద్యార్థులకు ప్రిన్సిపాల్ శైలజారాణి, వైస్ ప్రిన్సిపాల్ మస్తానప్ప, అధ్యాపకురాలు విష్ణుప్రియ తదితరులు అభినందించారు.

# 'నషా ముక్త్ యువ వికసిత్ భారత్' పోటీల్లో విద్యార్థులకు ప్రథమ బహుమతి

- విద్యార్థులను అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్ డా॥టి.శైలజా రాణి



ప్రథమ బహుమతిని అందుకొంటున్న విద్యార్థులు

**ఉరవకొండ, జూలై 31 ప్రభాతవార్త**

కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో మేరా యువ భారత్ నిర్వహించిన 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్' జిల్లాస్థాయి రీల్/షార్ట్ వీడియో పోటీల్లో ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం 5వ సెమిస్టర్ (కంప్యూటర్ అప్లికేషన్స్) చదువుతున్న విద్యార్థులు మధు, నవీన్, సుంకన్న, పరుశురామ్, పెద్దన్న ప్రథమ స్థానంలో నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ డా॥టి.శైలజారాణి తెలిపారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని ఎస్ఎస్‌బీఎన్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన "మాదక ద్రవ్యాల వ్యసనం-కుటుంబపై చూపే దుష్ప్రభావాలు" అనే సామాజిక అంశాన్ని విద్యార్థులు హృదయాలను కదిలించేలా రీల్ రూపొందించి అద్భుతంగా ప్రదర్శించి న్యాయనిర్ణేతల ప్రశంసలు అందుకొని జిల్లా ప్రథమ బహుమతిని కైవసం చేసుకున్నారన్నారు. ఈ అవగాహన రీల్‌కు కళాశాల కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగ అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మానిసేని సుధాకర్ కథ, స్క్రీన్‌ప్లే, ధర్శకత్వం వహించారన్నారు. యువతను మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచాలనే లక్ష్యంతో రూపొందించిన ఈ సందేశాత్మక రీల్ సామాజిక బాధ్యతను ప్రతిబింబిస్తూ విశేష ఆదరణ పొందిందన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా॥టి.శైలజారాణితోపాటు వైస్ ప్రిన్సిపాల్ డా॥టి.ఎన్.మస్తానప్ప, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ఎం.విష్ణుప్రియ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిల్లోనూ ఇలాంటి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.